
మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



## తెలంగాణ పథకాలు

# దేశానికే ఆదర్శం..!



లక్ష్మీ కుంటను పరిశీలిస్తున్న మంత్రి

**రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీ లేదు..**
**3వ సారి హ్యాట్రిక్ సాధించి అధికారంలోకి వచ్చి తీరుతాం..**
**తెలంగాణ లోని విద్య, వైద్యం, తాగు, సాగు నీటి పథకాలు దేశంలో మరెక్కడ అమలు కావడం లేదు..**
**రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి..**



శోభకృత్ నామ సంవత్సర పంచాంగ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి

**వనపర్తి ప్రతినిధి,మార్చి 22 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అప్పాయిపల్లి గ్రామానికి చెందిన 40మంది కాంగ్రెస్ పార్టీ కార్యాకర్తలు విజయమోహన్, అజయ్ కుమార్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి మంత్రి బీఆర్ఎస్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయంగా మరో రాజకీయ పార్టీ లేదని వరుసగా 3వ సారి తెలంగాణ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని మంత్రి నిరంజన్ రెడ్డి జోష్యం చెప్పారు. రాష్ట్రంలోని 40లక్షల మందికి ఆసరా పెన్షన్లు, 65లక్షల మందికి రైతు బంధు, 1లక్ష మందికి రైతు భీమా, 13లక్షల మందికి కళ్యాణలక్ష్మీ, 15లక్షల మందికి కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ కీర్తి సాధించిందని ఆయన అన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత స్థాయి లక్ష్యంతో విద్యను అందించేందుకు 1,000పైగా గురుకుల పాఠశాలలను నెలకొల్పామని రాష్ట్రంలో విద్య, వైద్యం సాగు, తాగునీరు, ఉపాధి రంగాలు దేశంలో మరెక్కడ అమలు కావడం లేదని మంత్రి పేర్కొన్నారు. పనిచేసే ప్రభుత్వానికే ప్రజల ఆశీస్సులు ఉండాలని అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ లోకి చేరికలు కొనసాగుతున్నాయని 9ఏళ్ల తెలంగాణ అభివృద్ధి దేశానికే ఆదర్శంగా నిలిచిందని వివిధ రంగాల్లో కేంద్రం ఇస్తున్న అవార్డులే ఇందుకు సాక్షం అని మంత్రి తెలిపారు. అనంతరం వనపర్తి కి చెందిన పండితులు ఒరుగంటి మహాశర్మ, ఒరుగంటి నాగరాజు శర్మ లు రూపొందించిన శోభకృత్ నామ సంవత్సర పంచాంగ పుస్తకాన్ని ఆవిష్కరించారు. వనపర్తి శ్రీనివాసాపూర్ పరిధిలోని లక్ష్మీకుంట ను నాయకులతో కలిసి మంత్రి సందర్శించారు. కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మెన్ రమేష్ గౌడ్, మాణిక్యం, పరంజ్యోతి, తదితరులు ఉన్నారు.



మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరుతున్న అప్పాయిపల్లి కాంగ్రెస్ కార్యకర్తలు

- నాడు కూలీలు..నేడు యజమానులు
- దళితబంధు పథకం తెచ్చిన మార్పు..
- సొంతూళ్లలోనే దర్జాగా బతుకుతున్న దళితులు
- అంతా కేసీఆర్ పుణ్యమే అంటున్న ఎల్లమ్మ వెంకటయ్య దంపతులు



# సగర్వం..జీవనం..!



దళితులు స్థితిగతులను మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన దళితబంధు పథకం ఎంతో మంది ఆర్థిక పరిస్థితిని మార్చివేసి వారి సొంత కాళ్ల మీద నిడబడేలా చేసింది. కూలీలుగా పని చేసే ఎంతో మంది దళిత కుటుంబాలు నేడు యజమానులుగా ఇతరులకు పని కల్పించే స్థాయికి ఎదిగారంటే అది దళితబంధు పుణ్యమే. అలాంటిదే హన్వాడ మండలానికి చెందిన లింగగాల ఎల్లమ్మ, వెంకటయ్య దంపతుల కథ. సర్కార్ వల్లే తాము సగర్వంగా బతుకుతున్నామంటున్న వారి జీవన మార్పుపై ప్రత్యేక కథనం. *మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 22, ప్రభాతవార్త*

మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలం అమ్మపూర్ తండాకు చెందిన నిరుపేద దళితులు ఎల్లమ్మ,వెంకటయ్య. గ్రామంలో చిన్న ఇంట్లో నివసిస్తున్నారు. వెంకటయ్య మేస్త్రీ పని చేస్తూ చాలీచాలని కూలితో జీవితం గడిపేవాడు. అయితే కుటుంబ పోషణ, ఆర్థిక పరిస్థితి వల్ల వెంకటయ్య దుబాయ్ వెళ్లి అక్కడ నాలుగేండ్లు కూలీగా చేశాడు. అక్కడ పని చేస్తున్న క్రమంలో కంటికి గాయం కావడంతో తిరిగి అమ్మాపూర్‌కు వచ్చేశాడు. తనకు వచ్చిన మేస్త్రీ పని చేస్తూ రోజుకు రూ.500 సంపాదించేవాడు. సంపాదన సరిపోక హైదరాబాద్‌లో భార్యభర్తలు పని చేసేవారు. రోజుకు వెయ్యి రూపాయలు సంపాదించిన తినడానికి ఊరికి వచ్చి వెళ్లడానికి వచ్చి వెళ్లేందుకు, పిల్లల చదువుల ఖర్చుకు సరిపోయేది. అదే సమయంలో ఎల్లమ్మ తండ్రి అనారోగ్యంతో మంచంపట్టాడు. కాగా అతడిని చూసే దిక్కు లేకపోవడంతో ఆ బాధ్యత కూడా ఎల్లమ్మపై పడింది. పిల్లలను చదివించుకోవడంతోపాటు ఎల్లమ్మ తండ్రికి మంచి వైద్యం చేయించాలని ఉన్నా చేతిలో డబ్బులు లేక సొంతూరుకు రాలేక నిస్సహాయ స్థితిలో ఉన్న తరుణంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన దళితబంధు వారి కుటుంబానికి వరంలా మారింది. వెంకటయ్య మేస్త్రీ పని చేసేవాడు కాబట్టి భవన నిర్మాణానికి సంబంధించిన యూనిట్ తీసుకుంటే బాగుంటుదని అధికారులు తెలుపడంతో ఎల్లమ్మ పేరుపై యూనిట్ మంజూరు అయ్యింది. దానికి తిరుమల సెంట్రింగ్ యూనిట్ అని పేరు పెట్టారు. ఈ యూనిట్ కింద రూ.10లక్షలు మంజూరు కాగా లక్ష రూపాయల వ్యయంతో ఉన్న ఇంటి ముందే చిన్న షెడ్డు ఏర్పాటు చేసుకున్నారు. మేస్త్రీ కావడం వల్ల షెడ్డు నిర్మాణం కూడా సొంతంగా చేసుకున్నారు. తక్కిన మొత్తంతో సెంట్రింగ్‌కు సంబంధించిన సామాన్లు మొత్తం హైదరాబాద్ నుంచి కొనుగోలు చేశారు. ఒకేసారి రెండు మూడు ఇండ్లకు సరిపడా మెటీరియల్ కొనుగోలు చేసి సిద్ధంగా ఉంచుకున్నారు. చుట్టపక్కల ఇలాంటి సెంట్రింగ్ యూనిట్ ఎక్కడా లేకపోవడంతో గిరాకీ బాగా పెరిగింది. సామాన్లు కిరాయికి ఇవ్వడమే కాకుండా గిరాకీ లేనప్పుడు భార్యాభర్తలు కూలీ పనులకు కూడా వెళ్తున్నారు.





**మా సెంట్రింగ్ యూనిట్ బాగా నడుస్తున్నది..**

కిష్టంపల్లి, మునిమోక్షం, గోవింద తదితర గ్రామాలకు సెంట్రింగ్ మెటీరియల్ ఇస్తున్నాము. నెలకు రూ.30వేలకు పైగానే మిగులుతున్నాయి. ఈ పథకం బాగుంది. నాలాంటి వాళ్లకు వరంలాంటిది. బతకడానికి దుబాయ్ వెళ్లిన తాము, తిరిగి సొంతూళ్లలోనే పని చేసుకోవడం అందరి మధ్యనే ఉండడం ఆనందంగా ఉన్నది.

– దంపతులు ఎల్లమ్మ, వెంకటయ్య, అమ్మాపూర్

**అట్టడుగు దళితులకు ప్రోత్సాహం..**



ఆయా రంగాల్లో అనుభవం ఉన్న వారికి దళిత బంధు యూనిట్లు ఇస్తే బాగా ఉపయోగపడు తుంది. లబ్ధిదారులను గుర్తించి యూనిట్లు కేటా యిస్తే విజయవంతంగా నడుస్తుంది. ఇతరుల పని చేయలేక , వచ్చే జీతం, కూలి సరిపోక ఇబ్బందులు పడేవారికి ఉన్న ఊరిలోనే సొం తంగా పని చేస్తే తృప్తి కలగడమే కాక ఇతర పనులు కూడా చేసుకుంటారు. అట్టడుగున ఉన్న దళితులకు ప్రోత్సహిస్తే ఈపథకం అద్భుతంగా నడుస్తుంది..

– శంకర్, సర్పంచ్,అమ్మాపూర్ తండా

**గర్వంగా బతుకుతున్నారు..**



అమ్మాపూర్ తండాలో రెండు దళిత కుటుంబాలు ఉన్నాయి. వారిద్దరికి దళితబంధు పథకం కింద ఒకరికి ట్రాక్టర్, మరో కుటుంబానికి సెంట్రింగ్ యూనిట్ ఇచ్చాము. ఈ రెండు యూనిట్లు చాలా బాగా నడుస్తున్నాయి. మండలంలో 35మంది లబ్ధిదారులకు 31 దళితబంధు యూనిట్లు ఇచ్చాము. ఇందులో ట్రాక్టర్ ట్రాలీలు 12,ఒక జేసీబీ,13 మినీ డెయిరీ, 2సెంట్రింగ్,2 పౌల్ట్రీ ఫామ్,ఒక సిమెంట్,స్టీల్ షాప్ పెట్టించాం. ఇవన్నీ లబ్ధిదారులు బాగా నడిపించుకుంటున్నారు. 35 కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగవడం మూలంగా వారి పిల్లలకు మంది విద్యను అందిస్తున్నారు. గ్రామాల్లో గర్వంగా బతుకుతున్నారు.

– ధనుంజయ గౌడ్, ఎంపీడీవో,హన్వాడ

# రైతుల పక్షాన నిలిచిన ప్రభుత్వం..!

**షేక్‌పల్లిలో బండలాగుడు పోటీలు**
**ప్రారంభించిన ఢిల్లీ అధికార ప్రతినిధి మంద ఎమ్మెల్సీ చల్లా, జడ్పీ ఛైర్మన్ సరిత**

**ఇటిక్యాల, మార్చి 22 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో రైతులను అన్ని విధాలుగా ఆదుకుని రైతు పక్షాన ప్రభుత్వం నిలుస్తుందని గ్రామీణప్రాంతాలలో ఉగాది పండగ సందర్భంగా రైతు సంబరాలు జరుపుకోవడం అందరు సంతోషంగా గడపడం మంచి పరిణామమని ఢిల్లీ అధికార ప్రతనిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, జడ్పీ ఛైర్మన్ సరిత అన్నారు. బుధవారం మండల పరిధిలోని షేక్‌పల్లి గ్రామంలో ఉగాది పండగ శోభకృత్ నామ సంవత్సరము పురస్కరించుకుని గ్రామసర్పంచ్ రవిందర్‌రెడ్డి, యువ నాయకుడు శ్రీధర్‌రెడ్డి, గ్రామ రైతు కమిటి ఆధ్వర్యంలో అంత రాష్ట్ర బండలాగుడు పోటీలను రెండు రోజులపాటు నిర్వహిస్తుండగా ఈ పోటీలను ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం, ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి, జడ్పీచైర్పర్సన్ సరిత, ఎంపిపి స్నేహ శ్రీధర్‌రెడ్డి, జడ్పీటిసి హనుమంత్‌రెడ్డిలు హాజరై మొదటిరోజు పాలపళ్ల విభాగం బండలాగుడు పోటీలు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉగాది పండగ శోభకృత్ నామ సంవత్సరం సందర్భంగా సకాలంలో మంచి వర్షాలు కురిసి సమృద్ధిగా పంటలు పండాలని రైతు కళ్లల్లో ఆనందం నిండాలన్నారు. ఈ సందర్భంగా నాయకులు గెలుపొందిన వారికి బహుమతులు ఇచ్చేందుకు ముందుకు వచ్చిన దాతలను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.




షేక్‌పల్లిలో బండలాగుడు పోటీలు ప్రారంభిస్తున్న జడ్పీ ఛైర్మన్ సరిత తిరుపతయ్య

అంతేకాక అంతరాష్ట్ర బండలాగుడు పోటీలలో పాల్గొనేందుకు జోగులాంబ జిల్లా గద్వాల జిల్లా పరిధి రాయలసీమ ప్రాంతం నుండి 25 ఎద్దుల జతలు పాల్గొన్నాయి.

కార్యక్రమంలో మంద శ్రీనాథ్, ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్, గద్వాల జిల్లా మాజీగ్రంథాలయ ఛైర్మన్ బండారి భాస్కర్, గద్వాల జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ పటేల్ విష్ణువర్ధన్‌రెడ్డి, అలంపూర్ మార్కెట్ యార్డుమాజీ ఛైర్మన్ రామ్‌దేవ్‌రెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్లు గజేందర్‌రెడ్డి, రంగారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ చిన్న దేవన్న, పరమేశ్వర్‌రెడ్డి, చంద్రహాస్‌రెడ్డి, తిరుపతయ్య,శ్రీనాథ్‌రెడ్డి, నతానేలు, జైపాల్‌రెడ్డి, పల్లయ్య, సర్పంచ్ మల్లన్న, పాలపళ్ల విభాగం మొదటి బహుమతి దాత మహ్మద్ ఇలియాస్ అందజేశారు.

## గవర్నర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు..


**అలంపూర్,మార్చి 22 ప్రభాతవార్త :** తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర్య రాజన్‌ను ఉగాది పండగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి పండగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ పిసిసి రేవంత్‌రెడ్డి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే, ఏఐసిసి కార్యదర్శి ఎస్ఎ సంపత్‌కుమార్, హనుమంతరావు, మధుయాష్కి,పొన్నాల లక్ష్మయ్య తదితరులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



## రంజాన్ ఆనందంగా జరుపుకోవాలి

**మసీదుల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి : ఎస్పీ నరసింహ**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 22,ప్రభాతవార్త :** పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా ముస్లిం సోదరులకు బుధవారం ఒక ప్రకటన ద్వారా ఎస్పీ నరసింహ శుభాకాంక్షలు తెలిపారు. నెలరోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో మసీదుల్లో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేసుకుంటూ ఆనందోత్సాహాల నడుమ పండుగ నిర్వహించుకోవాలని కోరారు.



## తెలంగాణలో కవులు, కళాకారులకు ప్రోత్సాహం..

**- పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ - కవులు,కళాకారులకు సన్మానం**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 22,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ కవులు, కళాకారులు, సాహితీవేత్త లను దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ప్రోత్సాహకాలు అందిస్తూ గౌరవిస్తున్నామ ని పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సీఎం కేసీఆర్ స్వయంగా గొప్ప కవి, సాహిత్య అభిమాని అన్నారు. హైద రాబాద్‌లోని రవీంద్రభారతిలో శోభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదిన సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక శాఖ ఆధ్వ ర్యంలో నిర్వహించిన కవి సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణకు చెందిన కవుల ను ఘనంగా సన్మానించి, నగదు ప్రోత్సాహకాలను అందించారు. తెలంగాణ ఏర్పాటుకు జరిగిన ఉద్యమంలో కవులు, కళాకారుల పాత్ర ఎంతో గొప్పదన్నారు. ప్రముఖ కవులు దాశరథి, కాళోజీ పేరిట ప్రత్యేక సాహిత్య అవార్డులను ప్రతి ఏడాది కవులు, కళాకారులకు అందజేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సాహిత్య అభివృద్ధి కోసం తెలంగాణ సాహిత్య అకాడమీ ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. మహబూబ్‌నగర్‌ను కూడా హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాకవి గోరటి వెంకన్న, తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మన్ జూలూరి గౌరిశంకర్, సాంస్కృతిక శాఖ సంచాకులు మామిడి హరికృష్ణ, కవులు వనపట్ల సుబ్బయ్య,కోట్ల వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీకాంత్, సుభద్ర పాల్గొన్నారు.





## నేటి సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయండి...

**కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్**

**కల్వకుర్తి, మార్చి 22 ప్రభాతవార్త:** సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని ప్రతి పల్లె, పట్టణంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు గురువారం ఆమనగల్లు పట్టణంలో ఆలేటి నారాయణ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే సన్నాహక సమావేశానికి నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో విచ్చేసి జయప్రదం చేయాలని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అన్ని రకాల పథకాలను, విస్తృత స్థాయిలో ఏప్రిల్ నెల మొత్తం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు వివరించాలన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.



ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

# నెరవేరిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హామీ..!

**- నాలుగు నెలల కింద మాటిచ్చిన ఎమ్మెల్యే**
**- గూడు కల్పించిన సారుకు జీవితాంతం రుణపడి ఉంటాం: మాచారం శ్రీను**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 22, ప్రభాతవార్త:** నాలుగు నెలల కిందట ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మండలంలోని మాచారం గ్రామంలో పర్యటించారు. ఇల్లు లేక, కేవలం గోడలు మాత్రమే ఉండి ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ ఇబ్బంది పడుతున్న మాల శ్రీను ఇంటిని చూసి ఎమ్మెల్యే చలించిపోయారు. శ్రీను కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకుని చేయూతనందించారు. ఇంటి నిర్మాణం పూర్తి చేసేందుకు తన సొంత నిధులు ఇస్తానని మాటిచ్చారు. ఇచ్చిన మాట ప్రకారమే రెండు నెలల్లోనే ఇంటి నిర్మాణం పూర్తి చేయించారు. గతంలో వానొచ్చినా, ఎండకు కూడా కుటుంబ సభ్యులతో కలిసి ఇబ్బంది పడుతూ గోడల మధ్యే తలదాచుకునేవారు. వారి పరిస్థితి చూసి ఎట్టకేలకు నిర్ణయం తీసుకున్నారు. ఇంటి నిర్మాణం పూర్తి చేయాలని, ఖర్చులకు తనదే పూర్తి బాధ్యత అని చెప్పారు. మాట ఇస్తే తప్పని నేత అని మరోసారి రుజువు చేశారు. అన్నట్లుగానే ఇంటి నిర్మాణం పూర్తికావడంతో బుధవారం మాచారం పర్యటనకు వెళ్లిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని శ్రీను కుటుంబ సభ్యులు కలిసి ఆనందం వ్యక్తం చేశారు. తమకు గూడు కల్పించినందుకు జీవితాంతం రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు.అంతకముందు బాలానగర్ మండలం ఊటకుంట తండాలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయస్వామి దేవాలయాన్ని ఎమ్మెల్యే దర్శించుకున్నారు.నూతనంగా ప్రతిష్ఠగావించిన ఆంజనేయస్వామికి ప్రత్యేకపూజలు నిర్వహించారు.అనంతరం నేరళ్లపల్లి గ్రామంలో ఎమ్మెల్యే నిధులతో వేస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. పనులు నాణ్యతగా చేపట్టాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.



ఊటకుంటతండాలో ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే



ఊటకుంటతండాలో ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

**విద్యార్థినిని సన్మానించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**

**– ఢిల్లీ యూనివర్సిటీలో సీటు రావడంపై అభినందన**

జడ్చర్ల మండల కేంద్రంలోని ఇందిరానగర్‌కు చెందిన కొంగలి వరలక్ష్మి,కొంగలి యాదయ్య దంపతులు కూతురు కే వెన్నెలకు ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోమ్ ఎకానమిక్స్ యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీలో సీటు రావడంపై ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అభినందించారు. ఈమేరకు బుధవారం జడ్చర్ల క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కొంగలి వెన్నెలను సన్మానించారు. జడ్చర్లలోని ఇంటర్ విద్య పూర్తి చేసి ఢిల్లీ యూనివర్సిటీలో ఫ్రీ సీటు పొందడం కుటుంబ సభ్యులతో పాటు పట్టణానికే గర్వకారణమన్నారు. మున్ముందు బాగా చదివి మరింత పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మీరవీందర్, జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఎఎస్పై అరుణ్‌కుమార్**

**నారాయణపేట ప్రతినిధి,మార్చి 22 ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని దామరగిద్ద టౌన్‌లో పోలీసులు, ప్రజలకు, యువకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఎస్పై అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలు మత్తు పదార్థాలకు బానిసలు కారాదని గంజాయి డ్రగ్స్, మద్యం, ధూమపానం మొదలైన వాటికి యువకులు బానిసలు కావడం జరుగుతుంది. వాటిని సేవించిన అనంతరం అనేక నేరాలకు పాల్పడడం జరుగుతుంది. చాలామంది డబ్బు లేక దొంగతనాలకు,దోపిడీలకు పాల్పడడం జరుగుతుంది. అనేక రోగాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవడం జరుగుతుందని అందువల్ల ప్రజలకు వాటికి దూరంగా ఉండి మంచి అలవాట్లను అలవర్చుకోవాలని ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని వాట్సాప్, ఫేస్‌బుక్‌లో వచ్చే లింకులను ఓపెన్ చేయరాదని, తక్కువ ధరకే ఆన్‌లైన్‌లో వస్తువులు దొరుకుతున్నాయని చాలామంది తెలియకుండా డబ్బులు పంపించడం జరుగుతుంది. ఆన్‌లైన్‌లో రుణాల యాప్స్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఆన్‌లైన్ లోన్లు తీసుకోవడం జరుగుతుంది. లోన్ కట్టే సమయంలో వాళ్ల పెట్టే బాధలకు భరించలేక చాలామంది చనిపోవడం జరుగుతుందని అలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండి తోటివారికి అవగాహన కల్పించాలని తెలిపారు. అనుకోకుండా సైబర్ నేరాల నుండి మోసపోతే వెంటనే 1930 లేదా 100కు డయల్ చేసి కాల్‌చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకట్‌రాములు, కానిస్టేబుళ్లు లక్ష్మణ్, కుమార్, ప్రజలు, యువత, విద్యార్థులు పాల్గొన్నారు.



సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## మహంకాళి ఆలయాభివృద్ధికి రూ.96వేల విరాళం

**వెల్దండ, మార్చి 22 ప్రభాతవార్త:**వెల్దండ మండలం బొల్లంపల్లి గ్రామ పంచాయతీలోని ఈదమ్మబండ తాండలో మహంకాళి దేవాలయాభివృద్ధికి గాను ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఇచ్చిన రూ.3లక్షల విరాళంలో భాగంగా మూడో విడతలో రూ.96వేల విరాళం చెక్కును మాజీ సర్పంచ్ లాలునాయక్, మణిపాల్‌నాయక్‌లకు చైర్మన్ అందించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ లాలునాయక్ మాట్లాడుతూ ఆలయాభివృద్ధికి అడిగిన వెంటనే రాఘవేందర్‌రెడ్డి రూ.3లక్షలు అందించి ఆలయాభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మణిపాల్, జాన్య, అంజ్య, సక్రుతో పాటు తదితరులు ఉన్నారు.



## సాతర్లలో ప్రమాదవశాత్తు వరిగడ్డి వాముదగ్ధం..

**ఇటిక్యాల,మార్చి 22 ప్రభాతవార్త :** మండల పరిధిలోని సాతర్ల గ్రామంలో బుధవారం ఉగాది పండగ రోజు ప్రమాదవశాత్తు వరిగడ్డి వాముకు నిప్పంటుకున్న ఘటన చోటు చేసుకుంది. గమనించిన గ్రామస్తులు సమీపంలో ఉన్న బోరుమోటార్ల ద్వారా నీటిని తీసుకొచ్చి వరిగడ్డికి అంటుకున్న మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. గ్రామానికి చెందిన రైతు రామాంజనేయులు ఇటీవల పశువుల మేతకోసం పెబ్బేరు సమీపము నుండి నాలుగు ట్రాక్టర్ల వరిగడ్డిని సుమారు 50 వేల రూపాయలు ఖర్చుచేసి గ్రామానికి తీసుకొచ్చి కళ్లం దొడ్డిలో పశువుల మేతను ఏర్పాటు చేసుకున్నారు. అనుకోకుండా ప్రమాదవశాత్తు వరిగడ్డి వాముకు నిప్పంటుకోవడం వల్ల గ్రామస్తులు చేసిన ప్రయత్నంతో 70 శాతం మేర కాలిబూడిద అయిందని మిగిలిన గడ్డిని పశవులు తినే పరిస్థితి లేదని బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## వల్లూరులో ఎమ్మెల్యే అభివృద్ధి పనుల పరిశీలన

**ఇటిక్యాల,మార్చి 22 ప్రభాతవార్త :** మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం నిధుల నుండి అలాగే అప్పటి రాజ్యసభ సభ్యుడు టిజి వెంకటేష్, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద సిసి రోడ్ల నిర్మాణం తదితర పనులను సుమారు 90 లక్షలకుపైగా నిధులతో చేపట్టిన చేపడుతున్న పనులను బుధవారం ఎమ్మెల్యే అబ్రహం గ్రామానికి చేరుకుని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కోసం మరిన్ని నిధులు ఇచ్చి మరింత అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని కలిసికట్టుగా గ్రామస్తులు గ్రామాభివృద్ధిలో పాల్గొనాలని వివరించారు. అందరికి అవసరమైన పనులను ఎంపిక చేసుకోవాలని అలాగే గ్రామ రూపురేఖలు మారాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో మండల రైతుసమన్వయ సమితి అధ్యక్షుడు గ్రామ ఉపసర్పంచ్ గడ్డారెడ్డి,వేణుగోపాల్‌నాయుడు, ధర్మరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నూతన సంవత్సర ఉగాది సందర్భంగా..

## ఎమ్మెల్యేను ఆశీర్వదించిన వేదపండితులు

**మల్దకల్,మార్చి 22 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి శోభకృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. దేవాలయ వేదపండితులు మంత్రాలతో శాస్త్రోక్తంగా దీవించారు. ఈ సందర్భంగా ఉగాది నామ సంవత్సరంలో కెసిఆర్ సహకారంతో గద్వాల నియోజకవర్గ అన్ని వర్గాలలో అభివృద్ధి చెందాలని, వ్యాపారాలు, విద్య, వైద్యం దినదినాభివృద్ధి చెందాలన్నారు. ప్రజలందరు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సిరి సంపదలతో నిండు నూరేళ్లు సంతోషంగా జీవిం చాలని కోరారు. కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మన్ తిమ్మారెడ్డి, ఆలయ ఛైర్మన్ ప్రహ్లాదరావు, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటన్న, సర్పంచ్ యాకోబు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అజయ్, నరెందర్, మధునాయకి, తిమ్మరాజు, మల్దకల్ నాయకులు, కార్యకర్తలు,యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ అభియాన్..



**వీపనగండ్ల,మార్చి 22 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని 4,5, 1వ అంగన్వాడీ కేంద్రంలో పోషణ అభియాన్, (పోషణ పక్షం) కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ వంగూరు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వంటల పోటీ కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరిగింది. పోటీల్లో గ్రామంలోని 5జంటలు పాల్గొని రుచికరమైన వంట లను తయారు చేసి ఈ కార్యక్రమంలో ప్రదర్శించారు. అంగన్వాడీ టీచర్లు పసి పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించడంతో పాటు గ్రామాల్లోని యువ జంటలకు రుచికరమైన వంటల తయారీలో మెలుకువలు నేర్పడం ఎంతో ఆనందించదగ్గ అంశం అని సర్పంచ్ నరసింహారెడ్డి అన్నారు. అంగన్వాడీ టీచరుల, యువజంటలు, మహిళలు చిన్నారులతో ఈ కార్యక్రమం ఎంతో ఆహ్లాదకరంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌సీహెచ్ ఎం.నాగేశ్వరమ్మ, ఎంఆర్‌సీ వెంకటేష్, వార్డు సభ్యురాలు శివలీల, అంగన్వాడీ టీచర్లు సుగుణ భాయ్, మహేశ్వరి, అంగన్వాడీ హెల్పర్లు లచ్చమ్మ. నీరజ, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత రైతుకు ఆర్థిక సహాయం అందజేత...

**కల్వకుర్తి, మార్చి 22 ప్రభాతవార్త:**తలకొండపల్లి మండలం కోరెంత కుంట తాండకు చెందిన రైతు మూడావత్ మల్లేష్‌కు చెందిన రెండు ఆవులు కుక్కల దాడిలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి బాధిత రైతుకు ఫౌండేషన్ తరుపున రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో నాయకులు రాము, రవి, నర్సింహ్మా, రాములు, బాలునాయక్, అనురాధ నరేందర్‌గౌడ్, ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.



## అకాల వర్షంతో

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి..

**వనపర్తి జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు డి.బాల్‌రెడ్డి**

**వీపనగండ్ల,మార్చి 22 ప్రభాతవార్త:** అకాల వర్షంతో నష్టపోయిన రైతుల యొక్క వివిధ రకాల పంటల ను గుర్తించి వాటి విలువ అంచనా వేసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వన పర్తి జిల్లా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి.బాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. రైతులు అప్పులు చేసి వ్యవసాయానికి పెట్టుబడులు పెడుతున్నారని అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన కోరారు.



# మన్యంకొండలో ఘనంగా ఉగాది సంబరాలు..

- సాంప్రదాయరీతిలో పంచాంగ శ్రవణం
- స్వామి వారిక ప్రత్యేక అభిషేకాలు
- దర్శనానికి తరలివచ్చిన భక్తులు



మన్యంకొండలో పంచాంగ శ్రవణాన్ని వినిపిస్తున్న పురోహితులు



స్వామి వారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

**దేవరకద్ర,మార్చి 22 ప్రభాతవార్త:** మన్యంకొండలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో బుధవారం ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ప్రతి ఏడాది దేవస్థానంలో ఉగాది పర్వదిన వేడుకలను నిర్వహిస్తారు. అందులో భాగంగానే శోభాకృత్ నామసవత్సరం ప్రారంభం సందర్భంగా ఈ ఏడాది కూడ దేవస్థానంలో ఈ వేడుకలను సాంప్రదాయరీతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానంలోని రథమండపంలో స్వామి వారి సన్నిదిలో పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని భక్తిశ్రద్దలతో నిర్వహించారు. పర్వదినం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారిని వివిధ రకాల బంగారు ఆభరణాలు,రకరకాల పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.

**భక్తుల పూజలు..**

ఉగాది పండుగ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి భక్తులు బుధవారం మన్యంకొండకు అధికసంఖ్యలో తరలివచ్చారు.ఈ సందర్భంగా దేవస్థానం ముందున్న కోనేరులో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకొన్నారు.అలాగే దేవస్థానం అనుబంద దేవాలయమైన శివాలయంలో కూడ భక్తులు పూజలు నిర్వహించారు. దిగువ కొండ వద్ద నున్న శ్రీ అలివేలు మండతాయారు చదేవస్థానంలో కూడ భక్తులు పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు తదితర పూజలు నిర్వహించారు.

## తుల్జ భవాని ఆలయ నిర్మాణానికి కృషి...

**కల్వకుర్తి, మార్చి 22 ప్రభాతవార్త:**ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ కల్వకుర్తి పూర్వపు నియోజకవర్గంలోని ఆమనగల్లు మండలం విఠాయిపల్లి పెంట తాండను సందర్శించి తండా వాసులకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. గిరిజనుల ఆరాధ్య దైవ్యమైన తుల్జ భవాని ఆలయ గోపురం నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని తండా వాసులకు హామీ ఇచ్చారు. అనంతరం తండాలో పర్యటించి గుడిసెల్లో జీవిస్తున్న నలుగురు నిరుపేదలకు పక్కా ఇండ్లు నిర్మించేందుకు ఉప్పల వెంకటేష్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. త్వరలోనే వారికి పక్కా ఇండ్లు నిర్మించి ఇస్తానన్నారు. గ్రామంలో 20 వీధి లైట్లను ఏర్పాటు చేసి తండాలో వెలుగులు నింపుతానన్నారు. తండాకు విచ్చేసిన ఉప్పల వెంకటేష్‌ను గిరిజనులు పూలు చల్లి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు గోపాల్‌నాయక్, జటావత్ శంకర్ త్రి మూర్తులు, అలూరి పర్వతాలు, మాజీ సర్పంచ్ కంది వెంకట్‌రెడ్డి, నాయకులు పర్మనాయక్, గంసియనాయక్, మల్లేష్, కృష్ణ, నారమోని రాజు, శివలింగం, కంది మోహన్‌రెడ్డి, ఎండ్లపల్లి ముత్యంరెడ్డి, రాజునాయక్, బాలునాయక్, తండా వాసులు తదితరులు ఉన్నారు.



ఉప్పల వెంకటేష్‌కు స్వాగతం పలుకుతున్న తండా వాసులు

## శోభకృత్ తెలుగు సంవత్సర ఉగాది వేడుకలు..

**వెల్దండ, మార్చి 22 ప్రభాతవార్త:**వెల్దండ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో శోభకృత్ తెలుగు సంవత్సర ఉగాది వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ తమ ఇండ్లలో బక్షాలను పచ్చడి చేసి తమ ఇష్ట దైవతలకు నైవేధ్యం సమర్పించి కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. గ్రామాల్లోని దేవాలయాల్లో పురోహితులు పంచాగ శ్రావణం నిర్వహించారు. వెల్దండ మండల కేంద్రం గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీగా డప్పు వాయిధ్యాలతో శ్రీ పాండురంగ నాయక దేవాలయానికి చేరుకొని దేవాలయంలో గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు గావించారు. పంచాగ శ్రావణంలో పురోహితులు భాస్కర్‌శర్మ పాల్గొని రాశుల వారి ఫలాలు చెబుతుండటంతో ప్రజలు ఆసక్తిగా విన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ,ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, నాయకులు శశిపాల్‌రెడ్డి, వజ్రలింగం, యెన్నం.కృష్ణారెడ్డి, క్యాసరపు వెంకటయ్య, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, రంగయ్య, టి.జంగయ్య, సుధాకర్‌రెడ్డి, చెన్నయ్యచారి, ప్రభాకర్, లక్ష్మయ్య, శ్రీనివాసులు, జనార్ధన్, అంజయ్య, దేవేందర్, నిరంజన్, జంగాచారి, రామస్వామి గజిని శ్రీను, భయ్య మల్లయ్య, కొండలుయాదవ్‌తో పాటు తదితరులు ఉన్నారు.



వెల్దండలో పంచాగ శ్రావణం వింటున్న గ్రామ సర్పంచ్, భక్తులు


## పత్రికలపై, జర్నలిస్టులపై దాడి చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు..

**వనపర్తి టౌన్,మార్చి 22 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వంలో భాగస్వాములైన బీఆర్ఎస్ గుండాలు పత్రిక కార్యాలయాలపై, ఎలక్ట్రానిక్ మీడియా పై, దినపత్రికలపై, జర్నలిస్టుల పైన దాడి చేసి భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతుందని దీన్ని వనపర్తి జిల్లా బీజేపీ శాఖ తీవ్రంగా ఖండిస్తుందని ప్రజా స్వామ్య దేశంలో జర్నలిజానికి పత్రిక స్వేచ్ఛకు రాజ్యాగంలో రాశారు. ప్రభుత్వం మంచి పనులు చేసినప్పుడు మంచి గురించి, ప్రభుత్వం ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు, అక్రమాలకు పాల్పడుతున్నపుడు ప్రజలను చైతన్యవంతం చేయడం కోసం నిజాన్ని నిర్భయంగా పత్రికల వాళ్లు తెలియజేస్తుంటారు. మీ పత్రికలో ఎక్కువైందనీ మీ పత్రికలను బ్యాన్ చేస్తామని గుర్తు తెలియని వ్యక్తులతో, మఫ్టీ పోలీసులతో అర్థరాత్రిపూట దాడి చేసి పట్టుకుపోతున్నారు. ఇది ఆలా దారుణమైన విషయం ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ, జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి బచ్చు రాము, అధికార పార్టీకి సంబందించిన వారికి సొంత పత్రికలు ఉండవచ్చు వారి తప్పు, ఒప్పులుగా రాసుకోవచ్చు, చేయని పనులు చేసినట్లు రాసుకోవచ్చు, సొంత డబ్బా కొట్టుకోవచ్చు అలాంటి పత్రికల గురించి మాట్లాడకుండా ఇతర పత్రికల పై దాడి చేయడం భౌతికంగా జర్నలిస్టులపై దాడికి పాల్పడడం పోలీసులతో అక్రమంగా నిర్బందించడం ప్రజా స్వామ్య దేశంలో ఇలాంటి సంఘటనలు ఆవేదనకు గురి చేస్తున్నాయని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ద్రోహులను ఆనాడు విద్యార్థులను, యువకులను ఉద్యమంలో కొట్టిన వ్యక్తులను నేడు మంత్రివర్గంలో చేర్చుకొని ఇష్టాను రాజ్యంగా పాలన చేస్తున్నారని తెలంగాణ సంపద అంతా దోచుకొని మంత్రులు ఎమ్మెల్యేలు బాగుపడ్డారు కానీ తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఇంకా పేదరికంలోనే ఉన్నారని ఇవి ఎత్తిచూపిస్తున్న పత్రికలపై, జర్నలిస్టులపై దాడి చేస్తున్నారని వారు ప్రభుత్వాన్ని విమర్శించారు.

## పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న అడ్డాకుల జడ్పీటీసీ

**పెన్షన్ కు నోచుకొని ముగ్గురికి సొంతంగా నెల నెల పింఛన్ డబ్బులు పంపిణీ..**

**జడ్పీటీసీ సహృదయానికి ఋణపడి ఉంటాం..బాదితులు..**



బలీదుపల్లి లో వృద్దులకు పెన్షన్ డబ్బులు అందజేస్తున్న గ్రామ బీఆర్ఎస్ నాయకులు



అడ్డాకులలో కురుమూర్తి కుటుంబ సభ్యులకు పెన్షన్ డబ్బులు, కొత్త దుస్తులు అందజేస్తున్న చంద్రమోహన్ రెడ్డి

**అడ్డాకుల,మార్చి 22 ప్రభాతవార్త:** అడ్డాకుల మండల జడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారు. పేదరికం ఉన్నప్పటికీ కొన్ని కారణాల వల్ల పెన్షన్ కు నోచుకోని 3కుటుంబాలకు నెలనెల తన సొంతంగా పెన్షన్ డబ్బులు ఇస్తూ వారిని ఆదుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే బలీద్‌పల్లి గ్రామానికి చెందిన రాజీయబేగం, ముష్టిబాలరాజు లు వృద్ధాప్యంగా ఉన్నప్పటికీ వారికి పెన్షన్ రావడం లేదు ఈ విషయాన్ని గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు జడ్పీటీపీ రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించిన ఆయన గత 3నెలల నుండి రాజీయబేగం కు రూ.2వేలు, ముష్టి బాలరాజు కు రూ.2వేల చొప్పున ఆర్థిక సహాయం చేస్తున్నారు. అలాగే అడ్డాకుల మండల కేంద్రంలో నామాల పద్మమ్మ, ఉత్తన్న కుమారుడు, నామాల కురుమూర్తి కొన్ని కారణాల వల్ల అనారోగ్యానికి గురి కావడంతో కుటుంబ దీన పరిస్థితిని జడ్పీటీసీ దృష్టికి తీసుకెళ్లగా పండుగ సందర్భంగా పెన్షన్ డబ్బులతో పాటు కొత్త బట్టలు, పండ్లు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దిక్కులేని వారికి సొంత డబ్బులు ఇచ్చి ఆదుకుంటున్న అడ్డాకుల జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డికి లబ్ది దారులు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన ఉదార సహృదయానికి ఋణపడి ఉంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్రమోహన్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు ఎలుసరి బాలరాజు, లక్ష్మీ, నరసింహ,, మల్లికార్జున్, రాజేష్, వెంకటన్న, మనోహర్, రవి, అంజి, వెంకటరాములు, బలీద్‌పల్లి ఎంపీటీసీ గణేష్, బీఆర్ఎస్ నాయకులు ముష్టి శ్రీధర్, వంకని ఆంజనేయులు ఉన్నారు.

## ఎపీఎం కృష్ణయ్యను ఆదుకోవాలి...

**కల్వకుర్తి, మార్చి 22 ప్రభాతవార్త:**ఒక దళిత ఉద్యోగి ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించకపోవడం దారుణమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మబ్బు సాయన్న, మాల మహనాడు రాష్ట్ర కార్యదర్శి పంబల్ల సుధాకర్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పల్లె కృష్ణయ్య ఆమనగల్లు మండలంలో డీఆర్‌డీఎలో ఎపీఎంగా విధులు నిర్వహిస్తూ ఈ నెల 10న విధులు ముగించుకొని స్థానికంగా నివాసం ఉంటున్న కల్వకుర్తికి తిరిగి వస్తుండగా వెల్దండ సమీపంలో కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కృష్ణయ్య తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లోని సోమాజీగూడలోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కృష్ణయ్య చికిత్స నిమిత్తం రూ.20లక్షలు ఖర్చవుతుందని వైద్యులు సూచించడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నాయని, ప్రజా ప్రతినిధులు స్పందించి కృష్ణయ్యను ఆదుకొని చికిత్సకయ్యే ఖర్చులను సమకూర్చి చేయూతనందించాలన్నారు. విలేకరుల సమావేశంలో నాయకులు మల్లేష్, చిన్న, కటిక రామస్వామి, మబ్బు రామరాజు, విష్ణు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

## ఆలయంలో పూజలు

## నిర్వహించిన గోళి శ్రీనివాస్‌రెడ్డి



**వెల్దండ, మార్చి 22 ప్రభాతవార్త:**వెల్దడ మండల పరిధిలోని గాను గట్టుతండాలోని బాలాజీ ఆలయంలో శోభకృత్ నామ ఉగాది పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజినాయక్, గోరటి శ్రీనివాస్, ఉప సర్పంచ్ నర్సింహ్మా ముదిరాజ్, మారుతి రమేష్, మైసయ్య, రాజశేఖర్, శ్రీను, శేఖర్, లచ్చిరాం, గణేష్, గిరితో పాటు తదితరులు ఉన్నారు.

## అనాథ వృద్ధులకు ఆకలి

## తీరుస్తున్న చేయూత ఆశ్రమం శ్రీనివాస రెడ్డి..



**వనపర్తి రూరల్,మార్చి 22 ప్రభాతవార్త:** వనపర్తి మండలంలోని చిట్యాల సమీపంలో గల చేయూత అనా థ ఆశ్రమం నిర్వాహకులు వి.శ్రీనివా స్ రెడ్డి చిమనగుం టపల్లి, అంకూరు, బలిజపల్లి, పాంరెడ్డి పల్లి గ్రామాల్లోని అనాథ వృద్ధులకు మధ్యాహ్నం, రాత్రి రెండు పూటలు భోజనం అందిస్తున్నారు. ఈ నాలుగు గ్రామాల్లో కలిపి సుమారుగా 25మందికి ప్రతి రోజు ఆ గ్రామాలకు వెళ్లి వారికి రెండు పూటలకు కలిపి భోజనం అందిస్తున్నారు. ఈ అన్నాదానం చేయడాన్ని ఆయా గ్రామాల ప్రజలు హర్షిస్తున్నారు. దిక్కులేని వాడికి దేవుడే దిక్కు అన్నట్లు చేయూత ఆశ్రమ వృద్ధులకు ఆకలి తీరుస్తుంది.

## ఆలయాలను దర్శించుకున్న డీఎన్ఆర్...



శ్రీ లక్ష్మినర్సింహ్మస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న డీఎన్ఆర్

**ఊర్కొండ, మార్చి 22 ప్రభాతవార్త:**ఉగాది పర్వదిన వేడుకలను పురస్కరించుకొని ఊర్కొండ మండలం బొమ్మరాజుపల్లి గ్రామంలోని చెన్నయ్యగుట్టపై వెలిసిన శ్రీ లక్ష్మినర్సింహ్మస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాధారం గ్రామ సర్పంచ్ ద్యాప నికిల్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా రాంరెడ్డిపల్లి గ్రామంలోని శ్రీ ఆభయంజనేయస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలను దర్శించుకున్న డీఎన్ఆర్‌ను నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సనా ్మనించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న డీఎన్ఆర్

# ప్రజా సమస్యల పరిష్కారానికే అంకితం నా జీవితం


ఎంపీపీ మేఘారెడ్డి

- ప్రజా సంక్షేమం, అభివృద్ధే ప్రధాన అజెండా..
- 30ఏళ్ల రాజకీయ జీవితంలో ప్రజల కోసమే పనిచేసా..
- పెద్దమందడి బ్రాంచ్ కెనాల్ ద్వారా సాగునీరు ఇవ్వడం జీవితంలో మర్చిపోలేను..
- వనపర్తి నియోజకవర్గ నాయకులు, ఎంపీపీ మేఘారెడ్డి
- నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా బరిలో ఉండేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్న మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి,మార్చి 22 ప్రభాతవార్త:** వనపర్తి కళాశాలలో డిగ్రీ చదివా ..నాడు విద్యార్థి నాయకుడిగా ఎన్నో ఉద్యమాలు చేసి విద్యార్థి నాయకుడిగా అనేక పోరాటాలు చేశా. తోటి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకునే వాడిని. నా పోరాట పటిమ పెద్దమందడి, నియోజకవర్గ ప్రజలందరికి తెలిసిందే. 30ఏళ్లుగా ప్రజా జీవితంలో ఉండి ప్రజల కష్ట సుఖాలను నేరుగా చూశాను. ఏ ఆపద వచ్చిన విద్య, వైద్యం, ఆడపిల్లల పెళ్లిళ్లు ఏ సహాయానికైనా వెనకాడలేదు.పుట్టినప్పుడు లేమీలేదు పోయే నాటికి వెంట ఏమీరాదు మంచి, చెడు తప్ప.. ఎవ్వరిని ఒక్క రూపాయి కూడా చేయి చాచకుండా అవినీతి, అక్రమాలకు తావులేకుండా నియోజకవర్గ ప్రజలకు సేవ చేసేందుకే బీఆర్ఎస్ పార్టీకి రాజీనామ చేసి ప్రత్యామ్నాయంగా నియోజకవర్గంలో పర్యటిస్తున్నట్లు పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి తన మనోగతాన్ని ప్రభాతవార్తతో పంచుకున్నారు. నిత్యం జనంలోనే ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ప్రజా సంక్షేమం, సమాజ అభివృద్ధి రెండింటిని సమానం చేసుకుంటూ ముందుకు సాగుతున్నాం. వనపర్తి నియోజకవర్గంలో ఎంతో మంది పేదలకు విద్య, వైద్యం, ఆడపిల్లల పెళ్లిళ్ల చావుకు, బ్రతుకు కు అండగా నిలుస్తూ ఆదుకుంటూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తన సొంత నిధులను ఖర్చు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పేదలు ఎక్కడ ఎదురుపడిన అన్న అని సహాయం కోరితే లేదనకుండా తన వంతుగా ఆర్థిక సహాయం చేస్తూ ఆదుకుంటూ, నియోజకవర్గ ప్రజలకు నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్నాను. జిల్లా అధికారులతో తనకున్న అనుబంధాన్ని ప్రజల అవసరాల కోసమే వాడతానని సమస్యలు స్థానికంగా పరిష్కారం కావడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొంటున్నారు.

**నాది సున్నిత మనస్తత్వం..:** నేను చాలా సున్నిత మనస్తత్వం కలవాడినని, ఉంటూ వారికి కావాల్సిన అవసరాలు ప్రభుత్వం తీరుస్తుందా లేదా అనేది గమనించడం నాకుఅలవాటు అందులో లోటుపాట్లు ఉంటే జిల్లా అధికారు లను సైతం నిలబెట్టి ప్రశ్నించడం నా నైజం అదే అటు పెద్దమందడి ఇటు వనపర్తి నియోజ కవర్గ ప్రజలకు ఇప్పటి వరకు నచ్చింది.

**ప్రజా సంక్షేమమే అజెండా..**

ప్రజా ప్రతినిధిగా సేవ చేస్తూ అర్హులైన ప్రతి


గత వనపర్తి జిల్లా కలెక్టర్ శ్వేతామహంతితో గ్రామాల్లో పర్యటిస్తున్న ఎంపీపీ మేఘారెడ్డి(ఫైల్)

ఎవరైనా బాధలోఉంటే తట్టుకోలేను త్వరలోనే నియోజకవర్గంలోని అందరు నాయకులను సమ న్వయం పరుచుకొని గడప గడప కు తిరుగుతా. వివిధ సమసయలతో బాధపడుతున్న వారిని అక్కున చేర్చుకొని ఆదుకుంటానని మేఘారెడ్డి తనమనోగతాన్ని మనుసులో మాటనుబయటపెట్టారు. పెద్దమందడి బ్రాంచ్ కెనాల్ద్వారా జల్లాఘణపురం, పెద్దమందడి మండలాల్లోని వేల ఎకరాలకు సాగు నీరు ఇవ్వడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. రైతులకు సాగునీరు ఇవ్వడం నా జీవితంలో మర్చిపోలేని కొత్త అనుభూతి అని దేశానికి అన్నం పెట్టే రైతన్నను ఆదుకోవడం తన అదృష్టంగా భావిస్తానని రైతుల సమస్యల కోసం నిరంతరం పోరాడుతానని ఆయన వివరించారు.


పల్లెప్రగతి కార్యక్రమంలో భాగంగా సీఎంఓ కార్యాలయ ఓఎస్‌డీ స్మిత సబర్వాల్, ప్రియాంక వర్గీస్‌తో మేఘారెడ్డి (ఫైల్)


గిరిజన ఆడ బిడ్డలకు ఆర్థిక సహాయం చేస్తున్న ఎంపీపీ మేఘారెడ్డి తన సతీమణి తూడి శారద(ఫైల్)


పేదింటి ఆడపడుచు పెళ్లికి రూ.50వేల ఆర్థిక సహాయం అందజేస్తున్న మద్దిగట్ల టీఎంఆర్ యువసేన నాయకులు


తన మద్దతు దారులతో కలిసి బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లుగా ప్రకటిస్తున్న మేఘారెడ్డి (ఫైల్)

## నూతన పంచాంగం ఆవిష్కరణ


నూతన పంచాంగం ఆవిష్కరిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, మార్చి 22 ప్రభాతవార్త:** లయన్స్‌క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో బుధవారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నూతన పంచాంగాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ జూలూరి రమేష్‌బాబు, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు విచ్చేసి పంచాంగంను ఆవిష్కరించారు. అనంతరం వేద పండితులు పంచాంగ శ్రవణం వినిపించారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక కార్యక్రమాలను వారు అభినందించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు లయన్ కలిమిచెర్ల రమేష్, కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, కోశాధికారి దుగ్గి వెంకటేష్, మెంబర్‌షిప్ కమిటీ చైర్మన్ గుబ్బకిషన్, ఆర్య వైశ్య సంఘం నాయకులు శివ్వ జగదీశ్వర్, గంప శ్రీనివాస్, వాస శేఖర్, శ్రీధర్, అశోక్, రమణ, వీరేష్, ఉప్పు ఆంజనేయులు, మయూరి వేణు, భక్తులు తదితరులు ఉన్నారు.

# కొనసాగుతున్న నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర

## ●రాజ్యాధికారంతోనే మన వర్గాలకు న్యాయం జరుగుతుంది : గొంగళ్ల రంజిత్‌కుమార్



మాట్లాడుతున్న గొంగళ్ల రంజిత్‌కుమార్

**ధరూర్, మార్చి 22 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గొంగళ్ల రంజిత్‌కుమార్ఆధ్వర్యంలో 6వరోజు కొనసాగిన నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర బుధవారం ఉదయం ఉప్పేరు నుండి గుడ్డెందొడ్డి, వామన్‌పల్లి, నర్సన్‌దొడ్డి గ్రామం వరకు కొనసాగింది. మధ్యాహ్న భోజనం విరామం తర్వాత సాయంత్రం చిన్నచింతరేవుల, రేవులపల్లి, పెద్దచింతరేవుల వరకు చేరింది. అలాగే నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్రలో భాగంగా గుడ్డెందొడ్డి గ్రామానికి విచ్చేసిన సందర్భంగా ఆయనకు గ్రామస్తులు, మహిళా మణులు పెద్ద ఎత్తున ఘనంగా స్వాగతం పలికారు. వామన్‌పల్లి గ్రామంలో మహిళలు ప్రత్యేకంగా హారతులు ఇచ్చి తిలకం దిద్ది స్వాగతం పలికారు. పాదయాత్రలో మల్దకల్ మండలంలోని సద్దనోనిపల్లి, అమరవాయి అలాగే ధరూర్ మండలంలోని ఓబులోనిపల్లి గ్రామ ప్రజలు పాల్గొని నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్‌కుమార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ పేద వర్గాలను చైతన్యం చేయడానికి నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర గ్రామ గ్రామాన ప్రజలను ఐకమత్యం చేయడానికి నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకగా ముందుండి పోరాటం చేస్తామని అన్నారు. ఈ ప్రాంతలో గద్వాల కోటపై బహుజన జెండా ఎగురవేయడానికి బహుజనులందరు ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందని రాబోయే రోజుల్లో మన భవిష్యత్తు కొరకు నడిగడ్డ ప్రాంతంలో మార్పు ఒకచరిత్రలో నిలవాలని కోరారు. నడిగడ్డ ప్రాంతంలో సరైన విద్య, వైద్యం, సంక్షేమం అభివృద్ధి లేక వెనకబాటుకు గురైన ప్రాంతమని ఈ నడిగడ్డ ప్రాంతంలో విద్య, వైద్యం, సంక్షేమ అభివృద్ధికై మా పోరాటం నిర్వహిస్తామని రాబోయే రోజుల్లో బహుజన రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర ప్రారంభించినట్లు ఈ సందర్భంగా మాట్లాడారు. నడిగడ్డ ప్రాంతంలో రాబోయే రోజుల్లో గద్వాల కోటపైబహుజన జెండా ఎగరాలంటే మహనీయుడు అందరివాడు డా.బిఆర్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు అనే బలమైన ఆయుధంతో కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని కోరారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలు వారి సమస్యలను గొంగళ్ల రంజిత్‌కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న, నాగేష్, అవనిశ్రీ, వామన్‌పల్లి, రంగస్వామి, పరశురాముడు, ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, ఉపాధ్యక్షుడు మునెప్ప, ఆంజనేయులు, కెటిదొడ్డి మండల నాయకులు అంజి, భీమన్‌గౌడ్, ఏసు, ఉపేంద్ర, ఎల్లేష్, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, ఉపాధ్యక్షుడు ప్రేమ్‌రాజ్, కార్యదర్శి తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.


డోలు వాయిస్తున్న రంజిత్‌కుమార్

## ఎమ్మెల్యే తనయుడు బండ్లసాయి సాకేత్‌రెడ్డి జన్మదిన వేడుకలు


ఎమ్మెల్యే తనయుడి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**ధరూర్, మార్చి 22 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి తనయుడు బండ్ల సాయిసాకేత్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు డైరెక్టర్ కర్రెప్ప, మండల బిసి సెల్ కన్వీనర్ శ్రీను, మండల మైనార్టీ అధ్యక్షులు ఉమర్, మైనార్టీ సెల్ సెక్రెటరీ నౌషద్, సలీం, మునీర్, మొహ్మద్, ఇబ్రహీం, సూరి, రమణ, రఘు, మహేష్, వీరేష్, అతిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పండగ శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్



**గద్వాల ప్రతినిధి,మార్చి 22 ప్రభాతవార్త:** తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం శ్రీశోభకృత్ నామ సంవత్సరం)సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ గద్వాల పట్టణ ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఉగా ది పండగ శుభాకాంక్షలు తెలిపారు. శోభకృత్ అంటే శుభాలను కలిగిం చేదని, పేరు తగ్గట్లుగా కొత్త ఏడాదిలో అందరికి శుభమే జరగాలని ఆకాంక్షించారు. పండగను ఆనందంగాను, ఉత్సాహంగా జరుపుకోవాలని, అందరికి మంచి జరగాలని ప్రతిఇల్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండాలని మనస్ఫూర్తిగా భగవతుడ్ని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## ఎమ్మెల్యేకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్, రైస్‌మిల్ అసోసియేషన్ సభ్యులు


ఎమ్మెల్యేతో రైస్‌మిల్ అసోసియేషన్ సభ్యులు

**గద్వాల ప్రతినిధి,మార్చి 22 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలుగు నామ సంవత్సరం ఉగాది పండగ పర్వదినం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి కౌన్సిలర్ మురళి, జిల్లా రైస్‌మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులు పాండు పుష్పగుచ్ఛం ఇచ్చి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయిసాకేత్‌రెడ్డి జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో గద్వాలటౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, ఉపాధ్యక్షుడు ధర్మనాయుడు, అసోసియేషన్ కోశాధికారి సుదర్శన్‌శెట్టి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు భగీరథ వంశీ, కురుమన్న, సీతారాములు, రాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడా రంగంలో ఉజ్వల భవిష్యత్

**కల్వకుర్తి, మార్చి 22 ప్రభాతవార్త:** క్రీడా రంగంలో ఉజ్వల భవిష్యత్తు ఉందని, క్రీడల వల్ల శారీరక ధారుద్యంతో పాటు మానసిక ఉల్లాసం పెంపొందుతుందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని మినీ స్టేడియంలో నిర్వహించిన కేపీఎల్-2 టోర్నమెంట్‌కు గోళి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు స్నేహబంధాన్ని పెంపొందిస్తాయని, ప్రస్తుత కాలంలో శారీరక శ్రమ తగ్గిపోయిందని, శ్రమను పెంపొందించడంలో క్రీడలు ఎంతో తోడ్పడుతాయన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని క్రీడా పోటీలు ఏర్పాటు చేసుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గోరటి శ్రీనివాస్, అంజినాయక్, నాయకులు రాజశేఖర్, కిరణ్, లచ్చిరాం నాయక్, గణేష్, గిరి తదితరులు ఉన్నారు.


క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

## ఘనంగా ఉగాది సంబరాలు

- శ్రీశోభాకృత్ నామ సంవత్సరానికి ఘనస్వాగతం
- గ్రామాలలో పంచాంగ శ్రవణాలు


ఉగాది వేడుకలను జరుపుకొంటున్న దృశ్యం

**దేవరకద్ర, మార్చి 22 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో షడ్రుచుల సంగమమైన ఉగాది పండుగ పర్వదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాలలో ఈ వేడుక లను సాంప్రదాయరీతిలో, భక్తిశ్రద్దలతో నిర్వహించారు.దేవాలయాలలో ప్రత్యే క పూజలు నిర్వహించారు.పండుగ సందర్భంగా ఊరేగింపుగా దేవాలయాల వద్దకు వెళ్ళి పంచాంగ శ్రవణ కార్యక్రమాలను నిర్వహించారు.పూజారులు పంచాంగ శ్రవణాన్ని వినిపించారు. వారిని రాశిఫలాలు, గ్రహస్థి తులు ఉలా ఉన్నాయో ప్రజలు అడిగి తెలుసుకొన్నారు. తీపి వంటకాలను చేసుకొని ఆరగించారు.ప్రతి ఇంట్లో శుభచిహ్నాంగా భావించే మామిడి తోర ణాలను ఇంటి గుమ్మాలకు అలంకరించి ఈ వేడుకలను నిర్వహించారు. కొత్త పనులను చేపట్టారు. కొత్త వాహనాలు కొనుగోలు చేసి వాటితో పాటు తమ తమ పాత వాహనాలకు కూడ పూజలు నిర్వహించారు.ప్రతి ఇంటా ఉగాది పచ్చడి చేసి ఇంటిల్లిపాది తీపి, వగరు, చేదు, పులుపుల కలయికతో చేసిన పచ్చ డిని ప్రసాదంగా స్వీకరించారు. పండుగ సందర్భంగా ఆడపడుచులంతా పుట్టింటికి రావడంతో వారితో ప్రతి ఇల్లు కళకళలాడింది.

## జనప్రభంజన యాత్ర

**ధరూర్, మార్చి 22 ప్రభాతవార్త:** ధరూర్ మండల పరిధిలో కొనసాగుతున్న నడి గడ్డ ఆత్మగౌరవ పాదయాత్రకు రోజు రోజుకు ప్రజలమద్దతు లభిస్తుంది. బీరులేదు, బిర్యాని ప్యాకెట్‌లేదు. పెట్రోల్ లేదు, జేబులోకి ఐదొందల నోటు లేదు. స్వచ్ఛందంగా కదిలొస్తున్న జనం కాళ్లు బొబ్బలెక్కినా నడుస్తున్న మట్టి పాదాలు ఆధిపత్య నాయకులకు దడ పుట్టింది ఈ పాదయాత్ర అన్నారు. బానిసత్వాన్ని భరించలేని జనం ధిక్కారబాట పట్టారని ఏఇద్దరు కలిసిన ఇప్పుడు పాదయాత్ర చర్చనే జరుగుతుందన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న మద్దతు మహిళలు హారతులతో వీరతిలకం దిద్ది స్వాగతం పలుకుతున్నారని తెలిపారు.



## చిన్నరాజమూర్‌లో శ్రీరామనవమి వేడుకలకు ఏర్పాట్లు

**దేవరకద్ర, మార్చి22 ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రధానదేవాలయాలలో ఒకటైన దేవరకద్ర మండలం చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో శ్రీరామనవమి వేడుకలను ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ప్రతి ఏడాది ఆ వేడుకలను అత్యంథ ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ ఈ వేడుకలను నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఈ నెల దేవస్థానంలో ఈ వేడుకలను ప్రారంభించనున్నారు. మొదటి రోజు స్వామి వారి సన్నిధిలో ధ్వజారోహణం పూజా కార్యక్రమంతో వేడుకలకు శ్రీకారం చుడతారు. అలాగే అదే రోజు స్వస్థిపుణ్యాహవచనం, పూజ, ఎదుర్కోళ్ళు తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు.అలాగే ఈ నెల 30న శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తారు.అలాగే సుప్రభాతం, స్వామివారి అలంకరణ, పునర్వసు నక్షత్రం సందర్భంగా తలంబ్రాలు, సీతారామస్వామి రథోత్సవం, ప్రత్యేక భజనలు, తీర్థప్రసాద వితరణ తదతర పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు.అలాగే స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహిస్తారు. ఈ వేడుకలకు జిల్లా నలు మూలల నుండి దేవస్థానానికి భక్తులు అధికసంఖ్యలో తరలివస్తారు.


చిన్నరాజమూర్ ఆంజనేయస్వామి దేవస్థానం

**ఎప్రిల్6న హనుమాన్ జయంతి వేడుకలు:** చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో ఎప్రిల్6న హనుమాన్ జయంతి వేడుకలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా స్వామివారి సన్నిధిలో అదేరోజు పంచామృతాభిషేకం, మహాఅలంకరణ తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. తీర్థప్రసాద వితరణ, రాత్రికి స్వామివారి పల్లకిసేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు దేవస్థానం చైర్మెన్ ఆర్.గోపాలచారి, వ్యవస్థాపక అర్చకులు భీమాచారి, రామాచారి, రాఘవేంద్రాచారి, హనుమేష్‌చారి, పరిమళాచారి తెలిపారు. ఈ కార్యక్రమాలకు భక్తులు అధికసంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు..

## ఉగాది పండుగ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, పంచాంగ శ్రవణం

**వనపర్తి ప్రతినిధి,మార్చి 22 ప్రభాతవార్త:** ఉగాది పర్వదినం సందర్భంగా జిల్లాలోని ఆలయాలు భక్తులతో కిక్కిరిసాయి. ఉగాది పండుగను పురస్కరించుకొని ఆలయాల్లో ప్రత్యేక పూజలు, పంచాంగ శ్రవణాలు ఏర్పాటు చేయడంతో భక్తులు వేలాదిగా తరలివచ్చారు. బుధవారం ఉదయం నుండే శైవక్షేత్రాలు భక్తులతో నిండిపోయాయి. ఆలయాల్లో ప్రత్యేక పూజలు ఏర్పాటు చేయడంతో వివిధ ప్రాంతాల నుండి ఆలయాలకు భక్తులు సందర్శించి స్వామి వారిని దర్శించుకున్నారు. వనపర్తి పట్టణంలోని వెంకటేశ్వర స్వామి, రామాలయం ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కానాయిపల్లి గ్రామ శివారులో వెలసిన కోటిలింగేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. కార్తీక మాసంలో నిర్వహించే పవిత్రమైన కోటి లింగాల ప్రతిష్టలం భాగస్వాములు అయ్యేందుకు అలంపూర్ మాజీ ఎమ్మెల్యేరావుల రవీంద్రనాథ్‌రెడ్డి రూ.27,116 చెక్కును నిర్వాహకులకు అందజేశారు.


:కానాయిపల్లి కోటిలింగేశ్వర ఆలయంలో ఉత్సవాల నిర్వహణకు చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్ రెడ్డి

## జమ్ములమ్మ, సుంకులమ్మ దేవతలకు ప్రత్యేక పూజలు



**గద్వాల ప్రతినిధి,మార్చి22 ప్రభాతవార్త:** గద్వాలలోని నడిగడ్డ ఇలవేల్పు దైవం జమ్మిచేడు జమ్ములమ్మ ఆలయంలో శోభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.అర్చకులు అమ్మవారికి నదీ జలాలతో అభిషేకం నిర్వహించి అర్చన, ఆకుపూజ, హోమం తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు ఏర్పాటు చేశారు. ఉగాది పర్వదినం నాడు జమ్ము లమ్మను దర్శించుకుంటే ఏడాది పొడుగునా మంచి జరుగుతుందని నడిగడ్డ భక్తుల విశ్వాసం. గద్వాల కొత్త బస్టాండ్ దగ్గర సుంకులమ్మ అమ్మవారికి శోభకృత్ నామసంవత్సర ఉగాదిసందర్భంగా గద్వాల పట్టణ ప్రజలందరూ సుంకులమ్మ అమ్మవారిని దర్శించుకుని నైవేద్యాలు సమర్పించుకోవడం జరిగింది.

## తీన్మార్ మల్లన్నపై దాడి చేసి కిడ్నాప్ చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

● బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బచ్చు రాము



**వనపర్తి టౌన్,మార్చి 22 ప్రభాతవార్త:** ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న జర్నలిస్టు తీన్మార్ మల్లన్నపై దాడి చేసి కిడ్నాప్ చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి చట్ట ప్రకారంగా కఠినంగా శిక్షించాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బచ్చురాము డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలన చూస్తే భారతదేశంలో ఉన్నామా పాకిస్థాన్‌లో ఉన్నామా అనే అనుమానం తలెత్తుతుందని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో ఉద్యమకారులను అణచివేసే విధంగా రాక్షస పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రజలు త్వరలోనే తగిన బుద్ధి చెప్తారని, రోజు రోజుకు తెలంగాణ లో బీఆర్ఎస్ నాయకులు ఆగడాలు, అవినీతి శృతి మించిపోతున్నాయని, మహిళల మీద అత్యాచారాలు, హత్యలు పెచ్చుమీరాయని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడో ఓ చోట మహిళలపై బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు లైగింక వేధింపులకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. రాబోయే కాలంలో తెలంగాణలో బీఆర్ఎస్ కు గట్టిగా బుద్ధి చెప్పి బీజేపీ పార్టీని రాష్ట్రంలో అధికారంలోకి తెస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ముందరి తండాలో గిరిజన మహిళలకు బంజారా దుస్తులను పంపిణీ చేసిన సర్పంచ్ జయంతి



గిరిజన మహిళలకు దుస్తులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ జయంతి



సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా రూ.50వేల ఆర్థిక సహాయం చేస్తున్న ఎంపీపీ మేఘారెడ్డి

**పెద్దమందడి,మార్చి22 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముందరితాండాలో గిరిజన మహిళలకు ఆ తాండా గ్రామ సర్పంచ్ జయంతి శంకర్ నాయక్ బంజారా దుస్తులను పంపిణీ చేశారు.ఫిబ్రవరి 15న గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ జయంతిని తాండాలో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు హాజరైన పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి రూ.50వేలు ఆర్థిక సహాయం చేయగా జల్లాఘణపురం ఎంపీపీ కొడావత్ కృష్ణా నాయక్ గిరిజన మహిళలకు బంజారా వేశాధారణ కోసం దుస్తులను ఇవ్వనున్నట్లు ప్రకటించి ఉగాది పండుగ సందర్భంగా పంపడంతో బుధవారం స్థానిక సర్పంచ్ జయంతి ఆ గ్రామపంచాయితీ మహిళలకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాండా మహిళలు పాల్గొన్నారు.

## శోభకృత్ సంవత్సరానికి మండల ప్రజలు స్వాగతం



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 22 ప్రభాతవార్త:** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని హైందవ బంధువులు దేవాలయాలను దర్శించుకొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. బుధవారం నూతన తెలుగు సంవత్సరం శోభకృతు నామ ఉగాది పర్వదినం సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంతో పాటు పాటు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లోని దేవాలయాల్లో భక్తులు, ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం పంచాగ శ్రావణ కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతన సంవత్సరం నుంచి ప్రజలు మొదలు పెట్టే కార్యక్రమాల్లో ఎలాంటి లాభనష్టాల్లో చేకూరుతాయో, రాశి ఫలాలను బట్టి ఏ కార్యక్రమాన్ని ఎప్పుడు ప్రారంభించాలో నిర్ణయించుకొని పలు కార్యక్రమాలను నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు.పంచాగ శ్రవణకార్యక్రమం సుబ్రహ్మణ్యేశ్వరదేవాలయంలో గ్రామస్తుల సమక్షంలోపంచాగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించి దేశ భవిష్యత్తు,వ్యక్తిగతలాభానష్టాలు,పలురంగాలఅభివృద్ధిని అడిగి తెలుసుకున్నారు.

## కారు ముగ్గుతో ఉగాది పండగ శుభాకాంక్షలు



కౌన్సిలర్ సతీమణిని అభినందిస్తున్న ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి,మార్చి 22 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని లింగంబాయ్ కాలనీలో 31వ వార్డు కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు సతీమణి నరహరి సంగీత ఉగాది పండగ సందర్భంగా ఉగాది పండగ శుభాకాంక్షలు తెలియజేస్తూ కారు గుర్తు రూపంలో రంగుల ముగ్గురూపంలో వేసింది. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ముగ్గును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌన్సిలర్ సతీమణిని అభినందించి పండగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మురళి,గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, ఉపాధ్యక్షుడు ధర్మనాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు భగీరథ, వంశి, కురుమన్న, సీతారాములు, రాజు పాల్గొన్నారు.

## కాఫీ లుక్ టీ పాయింట్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి,మార్చి22 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని పాత హౌసింగ్ బోర్డులో కాఫీ లుక్ టీ పాయింట్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. షాప్ యజమాని ఎమ్మెల్యేకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. కాఫీ లుక్‌లో నాయకులతో కలిసి ఎమ్మెల్యే టీ తాగడం జరిగింది. కార్యక్రమంలో కౌన్సిలర్లు మురళి నరహరి గౌడ్, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, ఉపాధ్యక్షుడు ధర్మనా యుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, భగీరథ వంశీ, కురుమన్న, సీతారాములు,రాజు,నాయకులు, కార్యకర్తలు,యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# షడ్రుచుల సమ్మేళనం ఉగాది

- మండలంలో ఆనందోత్సవాల మధ్య తొలి పండుగ వేడుకలు
- శోభకృత్ సంవత్సరానికి మండల ప్రజలు స్వాగతం
- పచ్చని తోరణాలతో ఇండ్లు కళకళ...
- ఆసక్తికరంగా పంచాగ శ్రావణం



వాసవీ మాత ఆలయంలో పంచాగ శ్రావణం

**కల్వకుర్తి, మార్చి 22 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంతో మండల పరిధిలోని ప్రజలందరు శోభకృత్ తెలుగు సంవత్సర వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఉగాది పండుగను పురస్కరించుకొని ప్రతి ఒక్కరు తమ ఇండ్లను శుభ్రపర్చుకొని ఇళ్లకు మామిడి తోరణాలు కట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పట్టు వస్త్రాలు ధరించి తెలుగు సంవత్సరాది పండుగకు ఆహ్వానం పలుకుతూ ఇండ్లలో షడ్రుచులతో కూడిన పచ్చడిని చేసి దేవుడికి నైవేద్యం సమర్పించారు. ఉగాది పండుగ పర్వదినం సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో ఆలయ అర్చకులచే పంచాగ శ్రవణం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రాశ్చ్యాత సాంస్కృతిని పారద్రోలి,స్వదేశి సాంస్కృతిని కాపాడుకోవాలని కోరారు. 2023 సంవత్సరంలో ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని పేర్కొన్నారు. శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని కవి సమ్మేళనం, పంచాగ శ్రవణం గావించారు. అదే విధంగా శ్రీశ్రీశ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పంచగ శ్రావణ కార్యక్రమానికి ఆలయ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్‌బాబు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణలతో పాటు పలువురు సభ్యులు హాజరై అర్చకులు శ్రీ శోభకృత్ నామ తెలుగు సంవత్సర ప్రంచాగ శ్రవణాన్ని వినిపించారు. గ్రామాల్లోని దేవాలయాల్లో సాయంత్రం ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో పంచాగ శ్రవణం నిర్వహించారు. కార్యక్రమంలో హనుమాన్ దేవాలయంలో మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి, వెంకటేశ్వరస్వామి దేవాలయం వద్ద కల్వ మనోహర్, కల్వ రమేష్, కల్వ హరికృష్ణతో పాటు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గోల్కొండ కోటపై బిజెపి జెండా ఎగురవేయడమే లక్ష్యం

- కేంద్ర ప్రభుత్వ పాలన నచ్చడంతోనే పార్టీలో చేరికలు
- బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఎపి జితెందర్‌రెడ్డి
- బిజెపిలో చేరిన రిటైర్డ్ ఏఎస్పీ సర్వేశ్వర్‌రెడ్డి



రిటైర్డ్ ఎఎస్పీ డా.సర్వేశ్వర్‌రెడ్డి బిజెపిలో చేరిన సందర్భంగా మాట్లాడుతున్న ఎపి జితెందర్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,మార్చి 22 ప్రభాతవార్త:** గోల్కొండ జల్లాపై భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేయడమే తమ లక్ష్యమని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు పార్టీ చేరికల ఇంఛార్జి ఎపి జితెందర్‌రెడ్డి అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలో రిటైర్డ్ ఏఎస్పీ డా. సర్వేశ్వర్‌రెడ్డి మరికొందరితో కలిసి బిజెపి పార్టీలో చేరారు. ఎపి జితెందర్‌రెడ్డి స్వయంగా వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో విజయఢంకా మోగించి తెలంగాణలో అధికారం చేపట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, కేంద్ర ప్రభుత్వం, ప్రధాన మంత్రి నరెంద్రమోడీ పరిపాలన ఆయన తీసుకున్న నిర్ణయాలు,చేపడుతున్న అభివృద్ధిని చూసిచాలామంది బిజెపిలో చేరడానికి వస్తున్నారని అన్నారు. రిటైర్డ్ ఎఎస్పీడా.సర్వేశ్వర్‌రెడ్డి ప్రజాసేవ చేయడానికి బిజెపి పార్టీ అయితేనే మంచిదని భావించి పార్టీలో చేరడం, లోక కళ్యాణార్థం సుదర్శనయాగం చేయడం అభినందనీయమని అలాంటి వ్యక్తి సేవలు పార్టీకి ఎంత అవసరమని చెప్పారు. డా.సర్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో జాతీయ సమైక్యత ఒక ప్రధాన మంత్రి మోడీవల్లే సాధ్యమవుతుందని వారి పాలనా దక్షతను చూసి అంతర్జాతీయ పరంగా భారతదేశాన్ని గొప్ప స్థానంలో నిలబెట్టిన విధానాలకు చూసి తాను ఎంతో ఉత్తేజం చెందానని అందుకే బిజెపి పార్టీలో చేరి ప్రజాసేవ చేయ డానికి ముందుకు వచ్చానని చెప్పారు. తాను పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని, ఎల్లవేళలా పార్టీకి అండగా ఉంటానని అన్నారు. కాగా సర్వేశ్వర్‌రెడ్డితో పాటు దాదాపు 20 మంది బిజెపి పార్టీలో చేరారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు డా. రావుల రవింద్రనాథ్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు బి.కృష్ణ, జిల్లా అధ్యక్షులు రాజవర్ధన్‌రెడ్డి, పలువురు సీనియర్ నాయకులు మున్నూరు రవిందర్, డి.నారాయణ, బండారు కుమారస్వామి, బాశెట్టి శ్రీనివాసులు, జింకల కృష్ణయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి, అనుజ్ఞరెడ్డి, పెద్దిరాజు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న రెండవ విడత బహుజన రాజ్యాధికార యాత్ర

**తెలంగాణ ప్రభుత్వం ప్రజలను, నిరుద్యోగులను నిండా ముంచింది : బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 22 ప్రభాతవార్త:** తెలంగాణ అమరవీరుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలన కొనసాగుతుందని, ప్రజలు, నిరుద్యోగులు నమ్మి 2014, 2018లో అధికారమిస్తే అధికార దురంహకారానికి పాల్పడి ప్రజలను, నిరుద్యోగులను నిలువు దోపిడి చేస్తున్నారని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ అన్నారు. రెండవ విడత బహుజన రాజ్యాధికార యాత్ర 203వ రోజులో భాగంగా బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలంలో ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ బహుజన రాజ్యాధికార యాత్రలో భాగంగా 1400 గ్రామాలు తిరిగిన ఎక్కడికి వెళ్లిన తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉద్యోగాలు అడుగుతున్నారని, సీఎం కేసీఆర్ నోటిఫికేషన్లు వేసి ఉద్యోగాలు ఇస్తారని కుటుంబాలను వదిలి పట్టణాల్లో ఉండి ప్రిఫేరేషన్లలో ఉంటే పేపర్ లీకేజీలు చేసి మా పిల్లల జీవితాలను గుగ్గిపాలు చేశారని ఆవేదన చెందుతున్నారని ఆయన పేర్కొన్నారు. గ్రూప్ 1 వెయ్యి హత్యల కంటే తీవ్రమైనదని, గ్రూప్ 1 ద్వారా ఉద్యోగం పొందిన వారు రేప సెక్రటరిలు, పెద్ద అధికారులు అవుతారు కానీ ఇలాంటి అధికారులు రాష్ట్ర ప్రభుత్వంలో ఉంటే రక్షణను ప్రమాదంలే పడేస్తుందన్నారు. ఓ దిన పత్రికలో యదావిధిగా గ్రూప్-1 అని ప్రకటించినప్పుడే ఏదో ఉందని అర్థమై మార్చి 15న అమరణ నిరాహార దీక్ష చేస్తుంటే అక్రమంగా అరెస్ట్ చేసి కార్యకర్తలపై దాడులకు పాల్పడ్డారని ఆయన పేర్కొన్నారు. నేను అమరణ నిరాహార దీక్ష నిలుపకపోవడంతో ప్రభుత్వం తలొగ్గి గ్రూప్-1 పరీక్షను రద్దు చేసిందన్నారు. పేపర్ లీకేజీలపై సీబీఐచే విచారణ జరుపించాలని డిమాండ్ చేస్తే పట్టించుకోవడం లేదని, సీఎం కేసీఆర్ ఎవరిని కాపాడాలని చూస్తున్నారో అతి త్వరలో తేలుస్తామన్నారు. హనీ ట్రాప్ కేవలం ఒక్క శాతమే, ప్రవీణ్, రాజశేఖర్‌రెడ్డి, రేణుకలు కాకుండా అసలు కథనాయకులు వేరే వారు ఉన్నారని, వారిని బయటకు తీసే వరకు ఉద్యమం కొనసాగుతుందన్నారు. పేపర్ లీకేజీని సీబీఐకి అప్పగించకపోతే పాలకులు, ప్రజలందరు సమ్మెకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఉన్నారు.

# వక్ఫ్ బోర్డు చైర్మన్‌కు పరామర్శ

- మెరుగైన వైద్యం అందించాలని కోరిన పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్



**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 22,ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ వక్ఫ్ బోర్డు చైర్మన్ అన్వర్ పాషా అనారోగ్యంతో బంజారాహిల్స్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. ఈమేరకు విషయం తెలుసుకున్న పర్యాటక శాఖమంత్రి శ్రీనివాస్‌గౌడ్ బుధవారం దవాఖానకు చేరుకుని అన్వర్‌పాషాను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో ఆరాతీశారు. మెరుగైన వైద్య సేవలు అందించా లని డాక్టర్లకు సూచించారు. ఈ మేరకు కుటుంబ సభ్యులకు మంత్రి ధైర్యం చెప్పారు.

## ఘనంగా తెలుగు సంవత్సరాది శోభకృత్‌నామ ఉగాది వేడుకలు



పంచాంగ శ్రవణం వింటున్న రైతులు, ప్రజలు

**తెల్కపల్లి,మార్చి 22 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో, పరిసర గ్రామాల్లో బుధవారం తెలుగు సంవత్సరాది శోభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలు ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే మామిడి తోరణాలతో గృహ అలంకరణ చేసి నూతన వస్త్రాలు ధరించి ఉగాది షడ్రుచుల పచ్చడి సేవించారు. ఉగాది ప్రత్యేకమైన పిండివంటలు చేసి బంధువులు, కుటుంబ సభ్యులు ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. అనంతరం గ్రామాలలోని గ్రామ పంచాయతీ ప్రాంగణాలలో వేద పండితులు ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం చేసి ఈ సంవత్సరం పంటలు, వ్యయం, ఆదాయ వివరాలను రాశిఫలాలు, రైతులకు, ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచ్‌లు, రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## సమావేశ స్థలాన్ని పరిశీలించిన యువజన నాయకుడు

**అలంపూర్,మార్చి 22 ప్రభాతవార్త:** అలంపూర్ ఎమ్మెల్యే డా. అబ్రహం ఆదేశాల మేరకు ఈనెల 24వ తేదీన జరిగే ఉండవల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన సమావేశ కార్యక్రమానికి మండల కేంద్రంలో నిర్వహించే సమావేశ స్థలాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులతో పార్టీ నాయకులతో కలిసిడా.వి.ఎంఅజయ్ పరిశీలించారు.కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న ఆత్మగౌరవ పాదయాత్ర

**ధరూర్,మార్చి 22 ప్రభాతవార్త:** ధరూర్ మండల పరిధిలో కొనసాగుతున్న నడి గడ్డ ఆత్మగౌరవ పాదయాత్రకు రోజు రోజుకు ప్రజలమద్దతులభిస్తుంది. బీరులేదు, బిర్యాని ప్యాకెట్‌లేదు. పెట్రోల్ లేదు, జేబులోకి ఐదొందల నోటు లేదు. స్వచ్ఛందంగా కదిలొస్తున్న జనం కాళ్లు బొబ్బలెక్కినా నడుస్తున్న మట్టి పాదాలు ఆధిపత్య నాయకులకు దడ పుట్టింది ఈ పాదయాత్ర అన్నారు. బానిసత్వాన్ని భరించలేని జనం ధిక్కారబాట పట్టారని ఏఇద్దరు కలిసిన ఇప్పుడు పాదయాత్ర చర్చనే జరుగుతుందన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న మద్దతు మహిళలు హారతులతో వీరతిలకం దిద్ది స్వాగతం పలుకుతున్నారని తెలిపారు.

## దేశ సంస్కృతికి స్ఫూర్తి కవి గాయకులు



కవులను సన్మానిస్తున్న దృశ్యం

**మక్తల్,మార్చి 22 ప్రభాతవార్త:** దేశసంస్కృతి, సాంప్రదాయాలకు కవులు గాయకులు స్ఫూర్తి ప్రదాతలని, తెలంగాణ ప్రభుత్వం కళాకారులకు పెద్దపీట వేసి దేశం గర్వించే విధంగా ఆదరిస్తున్నదని సమాజ శ్రేయస్సు కు నిస్వార్థంగా కవితలు పాటల రూపంలో ప్రేరణ కల్పిస్తున్నది. కవులు, కళాకారులని మున్సిపల్ వైస్ చైర్మన్ హరినారాయణ్ భట్టడ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు గందె చంద్రకాంత్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉగాది సందర్భంగా బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు విజయసార్ నేతృత్వంలో ప్రముఖ కవి గాయకులు జ్ఞానేశ్వర్‌గౌడ్, సంగ నర్సింహులును పూలు, శాలువాలతో సత్కరించి ఉగాది పురస్కారం అందించారు. కార్యక్రమంలో బిఆంఎస్ పట్టణ కార్యదర్శి చెన్నారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, జొన్నల సుభాష్, కన్న జగదీశ్,సతీష్, బోయలక్ష్మణ్, బస్సపురం వెంకట్రాములు, గురులింగం,కార్తీక్, సురెందర్‌రెడ్డి, అలెనూర్ వినోద్, నారాయణ, శ్రీనివాస్‌రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

## ఉర్సే సుల్తాని 101వ గంధోత్సవం



కార్యనిర్వాహకులు షాహి నిజాముద్దిన్ మరోని

**లింగాల,మార్చి 22 ప్రభాతవార్త:** హైదరాబాద్ ఆగాపురలోని బోయిగూడ కమాన్‌వద్ద గల అందురూన్ దర్గా హజ్రత్ సుర్దార్‌బేగ్‌లో ఈనెల 24 నుండి హజ్రత్ ఖాజా సయ్యద్ సుల్తాన్ అలీ షా బుఖారి చిస్తీ, ఖాద్రి నిజామి ఖలం దరి ఫక్రి మిర్సాయి 101వ సంవత్సర ఉర్సే సుల్తాని గంధోత్సవం ప్రారంభ మవుతాని కార్యనిర్వాహకులు షాహి నిజాముద్దిన్ మరోని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 24న అసర్ నమాజ్ తర్వాత సాయంత్రం 5 గం.లకు గుసుల్ షరీఫ్, 25న అసర్ నమాజ్ తర్వాత సాయంత్రం ఐదుగంటలకు సందల్ ముబారక్ బాద్ నమాజె తరావీహ్ మహిఫిలె సమా,సందల్ మాలి, ముషాయిరా, 26న బాద్ నమాజ్, తరావిహ్ చిరాగాహ్, మహిఫిలె సమా,27న ఉదయం9 గం.లకు ఖురాన్‌ఖానీ, మహిఫిలె సమా రంగ్ ఒపెష్ ఖుషీ, చాదర్‌గుల్,మజారె షరీఫ్ ఉంటుందని సయ్యద్‌అసద్ హుస్సేన్ దర్గహ్ మహ్మద్‌రఫీఉర్సు కమిటి తెలిపారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు వారు తెలిపారు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు దుస్తుల పంపిణీ



**నవాబ్‌పేట,మార్చి 22 ప్రభాతవార్త:** ఉగాది పండగ కానుకగా గ్రామ పంచాయతీ కార్మికులకు ఉగాది పండగ కానుకగా దుస్తులు అందజేశారు. ఉగాది పండగ సందర్భంగా ఇప్పటూర్ ఉపసర్పంచ్ దుబ్బ రవికిరణ్ తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండగ సందర్భంగా గ్రామ పంచాయతీలో పనిచేసే ఏడు కుటుంబాలకు నవాబ్‌పేట మండల ఉపసర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు ఇప్పటూర్ గ్రామ ఉపసర్పంచ్ దుబ్బ రవికిరణ్ గ్రామ పంచాయతీ కార్మికులకు నూతన దుస్తులు అందజేశారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన బిఆర్ఎస్ యువజన నాయకుడు



**అలంపూర్,మార్చి 22 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని మండలంలోని రాజు నూతన గృహప్రవేశానికి వారి ఆహ్వానం మేరకు హజరై శుభాకాంక్షలు తెలిపారు. ఆర్. కిశోర్‌ను శాలువా, పూలమాలతో సత్కరించారు. అనంతరం చిన్నరామ లింగన్న కుమారుడు గృహ ప్రవేశానికి హాజరు కావడం మాకు చాలాసంతోషంగా ఉందన్నారు.కార్యక్రమంలో వెంకట్రాములు, ప్రభాకర్, పెద్దఈశ్వర్,మునిస్వామి, బోయ క్యాసరం,పురుషోత్తం, లక్ష్మన్న, సీమోన్,విజయ్, పాండు, నవీన్, వెంకటేష్, తిమ్మప్ప,రాము పాల్గొన్నారు.